

జాతీయ మాల మహానాడు నియోజక వర్గ ఇన్‌చార్జిగా రామస్వామి



నస్పూర్, సెప్టెంబరు4 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మాల మహానాడు మంచిర్యాల నియోజక వర్గ ఇన్‌చార్జిగా నస్పూర్‌కు చెందిన గరిసె రామస్వామిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాలు జారీచేశారు. మాల మహానాడు బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా గరిసె రామస్వామి తెలిపారు. త్వరలోనే మండలాల కమిటీల నియామకం చేస్తామన్నారు.

ఎన్‌వోసీ అందజేత



రజిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసి అందజేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు

లక్షెట్టిపేట, సెప్టెంబర్, 4(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఇటిక్యాలకు చెందిన రజిత అనే మహిళ కొద్ది రోజులుగా అనారోగ్యంతో అవస్థ పడుతుంది. తన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం స్థానిక నాయకులతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావును కలిసి తన పరిస్థితి విన్నవించుకోవడంతో స్పందించిన ఎమ్మెల్యే సీఎం ఫేసీ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఎల్‌వోసిని మంజూరు చేశారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ రజిత కుటుంబ సభ్యులకు గురువారంఅందించారు.

రేపు మంద కృష్ణమాదిగ రాక

జైపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 6న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ. 6వేలు, వృద్ధులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4 వేల పింఛన్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 20నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. పింఛన్లను పెంచాలని ఈ నెల 6న మండలంలోని దుబ్బపల్లిలోని పీఎల్ఎన్ఆర్ ఫంక్షన్ హాలులో పింఛన్‌దారుల సన్నాహక సభ నిర్వహిస్తున్నామన్నారు.

ఉపాధి కోర్సులపై మొగ్గు



- సాంప్రదాయ డిగ్రీ చదువులపై విద్యార్థుల అనాసక్తి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో భర్తీకాని సీట్లు
- జిల్లాలోని 4 కళాశాలల్లో సగానికిపైగా ఖాళీలే



బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల

బెల్లంపల్లి, సెప్టెంబరు4 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడి యట్ తరువాత ఎంతో మంది విద్యార్థులు సాధారణ డిగ్రీలు చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు ఉండడం లేదనే భావన విద్యార్థుల్లో నెలకొంది. పైగా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లు కూడా రావడం లేదు. ఒకవేళ్ల వచ్చినా ఏళ్ల తరబడి సన్నద్ధమైతే తప్ప ఉద్యోగం వచ్చే పరిస్థితి లేదు. దీంతో యువతీ, యువకులు ఉపాధికోర్సులు చేస్తే జీవితంలో స్థిరపడవచ్చనే భావనతో ఉన్నారు. బీఎస్సీ డిజిటల్ మార్కెటింగ్, అడ్వ టైజింగ్, మార్కెటింగ్ సేల్స్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, బీఎఫ్ఎస్‌టీ తదితర కోర్సుల వైపు విద్యార్థులు మళ్లుతున్నారు. ఈ కారణంగా డిగ్రీ కళాశాలల్లో సగానికి పైగా ఖాళీలే ఉంటున్నాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డిగ్రీ కళాశాలల్లో కొత్త కోర్సులను పెంచుకోవడానికి విద్యార్థులకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తే డిగ్రీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


ప్రచారం చేసినా స్పందన అంతంతే...

జిల్లాలో బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, లక్షెట్టిపేటలో నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. ఈ కళాశాలల్లో బీఏ, బీకాం, బీజడ్సీ, బీఎస్సీ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ కోర్సులకు గాను సంబందిత కళాశాల అధ్యాపకులు మూడు విడతల్లో సీట్ల కేటాయింపు కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. అంతేగాకుండా అడ్మిషన్ల సమయంలో సంబంధిత కళాశాల అధ్యాపకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరాలంటూ ప్రచారాలు సైతం చేపట్టారు. అయినప్పటికీ విద్యార్థులు...

మౌలిక వసతులూ కరువే..

ఇంటర్‌మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి దోస్తు (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా ప్రవేశాలు కల్పిస్తోంది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో 3విడతల్లో ప్రవేశాలు చేపట్టారు. విద్యార్థులు మాత్రం డిగ్రీపై అనాసక్తి చూపడంతో భారీగా సీట్లు మిగిలాయి. దీనికితోడు ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం కనీస మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులకు శాపంగా మారుతున్నాయి. ఏదేమైన డిగ్రీ కళాశాలల్లో 50శాతం సీట్లు భర్తీ కా కపోవడం గమనార్హం.

(తరువాయి 5లో)



గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు

- డీసీపీ భాస్కర్

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నామని డీసీపీ భాస్కర్ అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీసు కమిషనరేట్ మంచిర్యాల జోన్‌లో వివిధప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశామని డీసీపీ తెలిపారు. నిమజ్జనం కోసం తాండూర్, మంచిర్యాల, గోదావరిఖని బ్రిడ్జీవద్ద నిమజ్జనం జరిగే శోభాయాత్ర రూటు మ్యాప్‌ను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు, ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మంచిర్యాలజోన్ పరిధిలో వినాయకనిమజ్జనం శోభాయాత్ర బందోబస్తు కోసం ముగ్గురు ఏసీపీలు, 11మంది ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, 28మంది ఆర్ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, హెడ్‌కా నిస్టేబుళ్లు 175మంది మొత్తం మంచిర్యాల జోన్ పరిధిలో 2334 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొంటార న్నారు. మంచిర్యాల జోన్‌లో ఎక్కువగా విగ్రహాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కరఘాట్ లక్షెట్టిపేట, మంచిర్యాల పట్టణం గౌతమేశ్వర ఆలయం టెంపులు కాలేజీరోడ్డు, సీతారాంపల్లి ఇన్‌టెక్‌వెల్, ఇందారం బ్రిడ్జి, చెన్నూర్ పె ద్దచెరువు, బెల్లంపల్లి పెద్ద చెరువుల్లో నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు, ఫ్లడ్‌లైట్లు, క్రేన్‌లు, ప్లాట్‌ఫాంలు, మంచి నీటి వసతితో పాటు నిమ జ్జనం జరిగే ప్రాంతాల్లో గజఈతగాళ్లను ఉంచామన్నారు. సీసీ కెమెరా లు కూడ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు.



నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్, డీసీపీ భాస్కర్

శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలి

- మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్

మంచిర్యాలక్రైం: శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలతో కలిసి శాంతి సమావేశాన్ని ఏసీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, తహసీల్దార్ రహ్మతుల్ల హుస్సేన్, ఏడీఈ వేణుగోపాల్‌తో కలిసి నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో..

తరువాయి 5లో

విద్యారంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ కుమార్ దీపక్



వసతి గృహం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

తాండూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని షెడ్యూల్డు తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఈ క్రమంలో తంగళ్లపల్లి గ్రామంలో ఎస్టీ సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించామన్నారు. అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝాతో కలిసి పరిశీలించారు. వినాయక శోభాయాత్ర, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లను నియమించాలన్నారు. కలెక్టర్ వెంట, డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు.

సమ్మె నోటీసు అందజేత



అధికారికి వినతి పత్రం ఇస్తున్న హాస్టల్ ఉద్యోగులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పోస్టు మెట్రిక్ హాస్టళ్లలోని సిబ్బందికి వేతనాలు విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 5, 6 తేదీల్లో సమ్మె చేపట్టనున్నందున సమ్మె నోటీసును ఎస్సీడీడీ అధికారికి గురువారం ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందం ఆధ్వర్యంలో వర్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లకు 9 నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం వీరి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. వెంటనే వేతనాలను విడుదల చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఈ నెల 5, 6 తేదీల్లో టోకెన్ సమ్మెను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, కృష్ణ, వెంకటేష్, సునీత, శ్యా మల ,పద్మ పాల్గొన్నారు.

అటవీ భూములను ఆక్రమించడం నేరం

- ఎఫ్‌డీవో రామ్మోహన్

జన్నారం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్ టైగర్ జోన్‌లోని అటవీ భూముల్లో ఆక్రమించడం, చెట్లునరకడం చట్టరీత్యా నేరమని కేసులు తప్పవని జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్ అన్నారు. గురువారం స్థానిక ఎఫ్‌డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశం లో ఆయన మాట్లాడుతూ ఇందన్‌పల్లి రేంజ్‌లో గల కవ్వాల్ సెక్షన్‌లోని లోతొర్రెబీట్‌లో ఆదివాసీ, గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేసుకున్నారని, ఆక్రమించడం సరికాదన్నారు. కూలి చేయడానికి వచ్చామని చెప్పి త రువాత గుడిసెలు వేసుకొని అక్కడే ఉన్నామని భూమి ఖాళీ చేయాలని అధికారులు వెళ్లగా అదివారి పూర్వికులకు సంబంధించిన భూమిఅని ఖాళీచేసి వెళ్లేదిలే దన్నారు. బీష్మించుకుని కూర్చోవడం వల్ల అటవీ ఆక్ట్ తప్పవన్నారు. 1940లోనే నైజాం ప్రభుత్వం కవ్వాల్ బ్లా క్ ఫారెస్టుగా ఏర్పాటు చేసిందని, 2012లో కవ్వాల్ టైగర్ జోన్‌గా ఏర్పడిందని సర్వే నెంబర్ 112లో సుమారు 9600 ఎకరాల అటవీ భూమి ఉందని తెల్పి చెప్పారు. ఇది వారి పర్వీకుల భూమి కాదని, ఇది అటవీ శాఖకు చెందిన భూమి అని స్థానిక రెవెన్యూ, పోలీసుల సహకారంతో వారికి కౌన్సెలింగ్‌లు నిర్వహించిన మార్పు రావడం లేదని అటవీ చట్టం ప్రకారం ఆక్రమించిన వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. అటవీ భూముల్లో అక్ర మంగా గుడిసెలు వేసిన చెట్లు నరికిన అడవిలోకి వెళ్లిన తీవ్రపరిణామాలు ఉంటాయన్నారు. వారు గుడిసెలు వేసిన చిత్రపటాలను మీడియా ముందు విడుదల చేశారు. ఈసమావేశంలో ఎఫ్ఆర్‌వో సుష్మారావు, శ్రీధరా చారీలు ఉన్నారు.

ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు చేపడుతు న్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం నస్పూర్‌లోని ఈవీఎం గోదామును అదనపు కలెక్టర్ చంద్ర య్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులతో కలిసి పరిశీలిం చారు. కలెక్టర్ మా ట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద భద్రత సిబ్బందితో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్య వేక్షకులు రామచందర్, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. బుచ్చన్నకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను గురు బ్రహ్మ అవార్డును పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వేదికగా ఐఎఎస్ రిటైర్డ్ అధికారి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జయ ప్రకాశ్ నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ముఖ్యంగా గణిత శాస్త్ర బోధనలో విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో సన్నద్ధం చేయడంలో ఆయన కృషి చేసినందుకుగాను ఈ అవార్డు అందించారు. విశేషమణి ఫౌండేషన్, డీఈవో యాదయ్య ఆయనను అభినందించారు.

గుండాల బీటీ రోడ్డుకు నిధుల మంజూరు



మంత్రి సీతక్క నుంచి నిధుల మంజూరు పత్రం తీసుకుంటున్న తిరుపతి

దండేపల్లి సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండల కేంద్రం నుంచి కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గుండాల గిరిజన గ్రామాల వరకు రూ25కోట్లలతో బీటీ రోడ్డు నిర్మాణంకోసం నిధులు మంజూరైనట్లు రాష్ట్రగిరిజన ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి వెల్లడించారు. దండేపల్లి నుంచి గుండాల వరకు 12కిలో మీటర్ల మేర సరైన రహదారి లేక ఆదివాసి గిరిజనులు వ్యవస్థలు పడ్డారు. దీంతో గిరిజనులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత శాఖ అధికారులతో కలిసి గతంలో గుండాల రోడ్డును పరిశీలించి సర్వే చేపట్టారు. ఆ విషయం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి సీతక్క దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారి చొరవతో దండేపల్లి నుంచి గుండాల వరకు రూ 25కోట్ల నిధులు మంజూరయ్యాయని, జీసీసీ చైర్మన్ తిరుపతి పేర్కొన్నారు. ఈమేరకు అప్పటి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క నుంచి నిధుల మంజూరు పత్రాన్ని అందించినట్లు ఆయన వెల్లడించారు.

ఎంజేపీ ఆర్‌సీవోకు గురుబ్రహ్మ అవార్డు



జయప్రకాశ్‌నారాయణ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న సేరు శ్రీధర్

హాజీపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహాత్మ జ్యోతిబా పులే బీసీ గురుకులాల ఉమ్మడి జిల్లా ఆర్‌సీవో సేరు శ్రీధర్‌కు గురు బ్రహ్మ అవార్డు దక్కింది. శ్రీరామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు ఈ అవార్డు ప్రధానం చేశారు. ప్రతిష్టాత్మకమైన అవార్డును గురువారం హైదరాబాద్‌లోని శ్రీరామానుజన్ ఫౌండేషన్‌లో మాజీ ఐఎఎస్ అధికారి, లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు జయ ప్రకాశ్‌నారాయణ చేతుల మీదుగా సేరు శ్రీధర్ అవార్డు అందుకున్నారు. శ్రీధర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన గురు బ్రహ్మ అవార్డు తనకు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. అవార్డు ఎంపిక చేసిన ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'అంగన్‌వాడీ'ల్లో అల్పాహారం

- అమలుకు సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- చిన్నారుల హాజరు పెంపునకు దోహదం

4



బెజ్జూరులోని అంగన్‌వాడీ కేంద్రం

సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ

- తప్పనున్న ప్రైవేటు ఫీజుల భారం

5

ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్

లక్షెట్టిపేట, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం తోనే రైతులకు యూరియాకొరత ఏర్పడిందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ అన్నారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం మన నియోజక వర్గానికి మాత్రమే యూరియా పూర్తి స్థాయిలో రావడం లేదని చెన్నూరు నియోజకవర్గ రైతులకు వచ్చిందని మన ఎమ్మెల్యే అస మర్థతతోనే యూరియా కొరత ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చాలని డిమాండ్ చేసారు. అంతకు ముందు స్థానిక ఉత్కూర్ చౌరస్తా నుంచి రైతులతో కలి సి ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు వీరమల్ల హరిగోపాల్‌రావు, మండల అధ్యక్షుడు హేమంత్‌రెడ్డి, జిల్లా కోశాధికారి రమేష్ చంద్, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల మధు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొప్పు కిషన్, నాయకులు కృష్ణమూర్తి, స్వామిరెడ్డి, సతీష్‌రావు, వెంకటరమణ రావు, సతీష్, రమణ, రాజగు రువయ్య, సతీష్, తులసి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



చెన్నూరులో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



దండేపల్లిలో నృత్యాలు చేస్తున్న మహిళలు

చెన్నూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణం, మండలంలో గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవాయిద్యాలు, మహిళల కోలాటం, యువతీ యువకుల నృత్యాలనడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. గాంధీచౌక్‌లో ఏర్పాటుచేసిన హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో గణనాథులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్దచెరువులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో చెన్నూరు సీఐ దేవేందర్‌రావు, రూరల్ సీఐ బన్సీలాల్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



కోటపల్లిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

దండేపల్లి : మండలంలోని పలు గ్రామాల్లోని గణనాథులను శోభాయాత్రగా తీసుకెళ్లి గూడెం, ద్వారక గోదావరినదిలో గణనాథులను నిమజ్జనం చేశారు. మహిళలు నృత్యాలు చేస్తూ అలరించారు.

కోటపల్లి : మండల కేంద్రంలో 9 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను గురువారం గంగ మ్మఒడికి నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన ఉత్సవాలను అత్యంత వైభవంగా జరిపారు. ఎలాం టి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీ సులు బందోబస్తు నిర్వహించగా విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించి స్థానిక పెద్దచెరువులో నిమజ్జ నం చేశారు.

గంజాయి కేసులో ముగ్గురికి జైలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా, సాగు చేస్తున్న మరో వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ డిస్ట్రిక్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ గురువారం తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎండీ తహసీనోద్దీన్ పోలీసు సిబ్బందితో ఏప్రిల్ 24, 2021న కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తనిఖీ నిర్వహించగా పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జాడి స్వీకర్(శ్రీకాంత్) అనే వ్యక్తి వద్ద ఎండు గంజాయి లభించగా దాన్ని స్వాధీనం చేసుకుని విచారించగా కోసిని వద్ద గల పర్దాన్‌గూడ గ్రామంలో కుమ్రం సాయికిశోర్ వద్ద తక్కువ ధరకు కొని లాభార్జన కొరకు ఇతర వ్యక్తులకు అమ్ముతులున్నట్లు స్వీకర్ తెలిపారు. ఎస్సై తన ఇబ్బందితో సాయికిశోర్ ఇంటి వద్ద తనిఖీ చేయగా సాయికిశోర్‌ను, తన ఇంటిలో గల రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని విచారించగా సిర్పూర్(టి) మండలం కోలాంగూడ గ్రామానికి చెందిన ఆత్రం భీం వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొలాంగూడ గ్రామానికి వెళ్లి ఆత్రం భీం ఇంటి వద్ద తనిఖీ చేయగా 1.2 కిలోల ఎండు గంజాయితో పాటు ఆత్రం భీమును అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆత్రం భీము గంజాయి పంటను పండిస్తూ సరఫరా చేయడం వల్ల అధిక మొత్తంలో లాభాలు ఆర్జించవచ్చనే దురుద్దేశంతో తన పత్తి, కంది పంటల మధ్యలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎస్సై తహసీనోద్దీన్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వెంకటేష్(మొదటి ఐఒ) వారిపై కేసు నమోదు చేయగా రెండోవ ఐఒ కాగజ్‌నగర్ సీఐ డి.మోహన్ విచారణ జరుపగా ప్రస్తుత టౌన్ సీఐ, ఎస్సైలు సాక్షులను కోర్టులు హాజరు పర్చగా పీపీ జగన్మోహన్‌రావు, ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ విచారణ జరుపగా నేరం చేసినట్లు రుజువురు కావడంతో ముగ్గురికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా చేసి పీపీ జగన్మోహన్‌రావు, ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ టౌన్ సీఐ ప్రేంకుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రాంసింగ్, ఏఎస్ఐ, సీడీపీఓ బాలాజీ, కోర్టు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

గణనాథుడికి కలెక్టర్ పూజలు



అధికారులను సన్మానిస్తున్న నిర్వాహకులు

తాండూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఐబీ లోని శ్రీ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకు డిని గురువారం కలెక్టర్ కుమార్ దీపక్, సీపీ అంబర్ కిశోర్ ఝా, డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌కుమార్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని, పోలీసులకు, అధికారులకు సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్,సీఐ దేవయ్య, ఎస్ఐ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశీలించి.. సూచనలు చేసి

లింగాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు నిర్వహించిన టీఎంఎల్ బోధనోపకరణాల మేళాను ఎంఈవో శ్రీనివాస్ పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. తెలుగు సబ్జెక్టులో మొదటి స్థానం లింగాపూర్ ఎంపీపీఎస్, రెండో స్థానంలో వంజారిగూడ పాఠశాల నిలిచింది. ఇంగ్లీష్‌లో మొదటిస్థానం గోండ్‌గూడ లింగాపూర్ పాఠశాల, రెండో స్థానంలో నాగూగూడ పాఠశాల నిలిచింది. గణితంలో మొదటిస్థానం గూంనూర్(కే) పాఠశాల, రెండో స్థానంలో వంజారిగూడ నిలిచింది. ఈవీఎంలో మొదటిస్థానం వంజారిగూడ, రెండో స్థానంలో మోడిగూడా పాఠశాల నిలిచినట్లు ఎంఈవో తెలిపారు.

'అంగన్‌వాడీ'ల్లో అల్పాహారం

- అమలుకు సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- చిన్నారుల హాజరు పెంపునకు దోహదం



బెజ్జూరులోని అంగన్‌వాడీ కేంద్రం

రెబ్బెన, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఒక పూట సంపూర్ణ పోషకాహారం అందిస్తోంది. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తోంది. కేంద్రా లను మరింత బలోపేతం చేసేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. కేంద్రాల్లో మరో కొత్త పథకం అమలుకు చర్యలు చేపట్టింది. ఇప్పటి వరకు ఒక పూట(మధ్యాహ్నం) మాత్రమే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వారం క్రితం మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే హైదరాబాద్ నగర పరిధిలోని 139 అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ఈపథకం అమలు చేస్తోంది. మెరుగైన ఫలితాలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది.

● ఐదు ఐసీడీఎస్ సెక్టార్ల పరిధిలో

జిల్లాలోని ఐదు ఐసీడీఎస్ సెక్టార్ల పరిధిలో 973 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 3-6ఏళ్ల లోపు 22,817 మంది చిన్నారులు ఆటపాటలతో కూడిన విద్యను నేర్చుకుంటున్నారు. కానీ చిన్నారుల హాజరు పూర్తి స్థాయిలో నమోదు కావడం లేదు. హాజరు శాతం సగటున 72శాతం నమోదు అవుతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గాను అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేచిన్నారుకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతనంగా అందించనున్న అల్పాహారం ద్వారా చిన్నారులు కేంద్రాలకు వచ్చేందుకు ఆసక్తి చూపే అవకాశాలున్నాయి. ఈ మేరకు హాజరు శాతం పెరుగటంతో పాటు వారి శారీరక పెరుగుదల కూడా మెరుగుపడనుందని అధికారులు భావిస్తున్నారు. కాగా, ఈ పథకం జిల్లాలోని వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాల్లోని చిన్నారులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండే అవకాశాలున్నాయి.

ఇంకా ఉత్వర్వులు రాలేదు..



జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అల్పాహారం అందించే విషయంపై అధికారికంగా ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని కొన్నికేంద్రాల్లో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఈ పథకం నిర్వహిస్తోంది.

● భాస్కర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి

అభివృద్ధి పనులపై సమావేశం

వేమనపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై గురువారం ఎంపీడీవో కుమారస్వామి సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలు, వన మహోత్సవం పురోగతి, ఇందిరమ్మ ఇళ్లప రోగతి, ఉపాధి హామీపనులు, పారిశుధ్య పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో హాఫీజుద్దీన్, మిషన్ భగీరథ ఏఈ సాయికృష్ణ, ఏపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పంట సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలి

భీమిని, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి, కూరగాయల సాగులో వాటి సంరక్షణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త స్రవంతి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సమగ్ర పంట యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంటలో సాగు అధిక వర్షాలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పంటల్లో తెగుళ్ల సమస్యలు రాకుండా ఏ మందులు వాడాలో వారికి వివరించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో వినోద్, పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో స్టెనోగ్రాఫర్ గ్రేడ్-3 పోస్టు భర్తీ చేసేందుకు పదవీ విరమణ పొందిన జ్యుడిషియల్ ఉద్యోగులతో పాటు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ ఒక ప్రకటనలో తెలపారు. ఈ నెల 20 లోగా పోస్టు, కొరియర్‌ల ద్వారా సీల్డ్ కవర్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నేరుగా కానీ, వ్యక్తుల ద్వారా కానీ వచ్చే దరఖాస్తులు తీసుకునే అవకాశం లేదని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన జ్యుడిషియల్ ఉద్యోగులకు ప్రధాన్యం ఉంటుందని తెలిపారు.

ఘనంగా బీమా వారోత్సవాలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయంలో గురువారం బీమా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏజెంట్లను శాలువాలతో సన్మానించారు. ఎల్ఐసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ సుభాష్, ఇతర సిబ్బంది నర్సయ్య, శ్రీధర్, ఏజెంట్లు అశోక్, సతీష్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, అరుణ్, శ్రీరామ్, మల్లేష్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పేదలకు నాణ్యమైన విద్య

వాంకిడి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో పేద గ్రామీణ వర్గాల వారికి నాణ్యమైన విద్య అందుతుందని డాక్టర్ బీఆర్ ఎస్ అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ వై వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆదర్శ డిగ్రీ కళాశాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బెండార గ్రామ సమీపంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ పేద వర్గాల వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సమత సపోర్ట్ పథకం ద్వారా ఆదివాసీలకు, దివ్యాంగులకు, ట్రాన్స్ సెండర్‌లకు రూ.500కే యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ పేద వర్గానికి చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేలా విద్యావంతులు, అధ్యాపకులు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఇది రెగ్యులర్ విద్యతో సమానమేనని, ఉద్యోగాలకు అర్హత ఉంటుందని ఆయన వివరిచారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు రవీందర్, వెంకటరమణ, ప్రిన్సిపాళ్లు కనకయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు సమీక్షించి, మెరుగైన విద్య అందేలా చూడాలని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో దహెగాం, బెజ్జూరు, పెంచికలపేట, చింతలమానేపల్లి మండలాల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 10 గంటల లోపు మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల, విద్యార్థుల గైర్హాజరుపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించాలని తెలిపారు. 50 శాతం విద్యార్థులు గైర్హాజరు అవుతున్నారని ఇందుకు గల కారణాలను తెలుసుకొని సంబంధిత విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడాలని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని ఈ నేపథ్యంలో విద్యార్థులకు విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన తాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల సమన్వయ కర్త అబిద్ అలీ, విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంక్షేమంలో భాగంగా చేపట్టిన మధ్యాహ్న భోజనంలో నిర్దేశించిన మెనూ తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, హాజరు పట్టికను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజన మెనూ ద్వారా అందించడం జరుగుతుందని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంకుశాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలన్నారు.

గురుకులంలో వైద్య శిబిరం

బెల్లంపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు 212 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా ఇందులో 15 మంది విద్యార్థులు జ్వరాల భారినపడ్డారని పేర్కొన్నారు. చర్మ, కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో 24మందిని గుర్తించి వైద్య శిబిరంలో చికిత్స అందించారు. పాఠశాల ఆవరణ చుట్టు దోమల మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సుచరిత,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'ఉద్యమకారులను భయపెట్టేలా వ్యవహరించడం సరికాదు'

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చూసుకోవడం కోసం, మత పరమైన అల్లర్లు జరగకుండా చూసుకోవడం కోసం 30 పోలీసు యాక్ట్‌ను ఉపయోగించాలని కానీ స్థానికంగా ఉన్న పోలీసులు దానిని పక్కదోవ పట్టిస్తూ ప్రజా ఉద్యమకారులను భయ పెట్టడం కోసం ఉపయోగిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట శ్రీనివాస్, దివాకర్‌లు ఆరోపించారు. గురువారం స్థానికంగ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం జిల్లా కేంద్రంలో విద్యా రంగ సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేస్తుంటే మీరు ఎలా చేస్తారని విద్యార్థి సంఘ నాయకులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని దీనిని సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దానిని విరమించుకోవాలని లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో నాయకుడు రాజేందర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ గనులకు ఫైవ్ స్టార్ అవార్డులు



అవార్డులు అందుకుంటున్న సీఎండీ, శ్రీరాంపూర్ జీఎం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని భూగర్భ గనులు ఆర్కే-న్యూ టెక్, ఆర్కే-6లకు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు వచ్చాయి. అలాగే ఉపరితల గనుల్లో ఆర్‌జీ-3 ఏరియా ఓసీపీ-1 ఎక్స్‌టెన్షన్, జేకే-5 ఓసీపీ ఫైవ్‌స్టార్ రేటింగ్ పొందాయి. ముంబైలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, శ్రీరాంపూర్ జీఎం ఎం.శ్రీనివాస్‌లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ప్రతి ఏడాది దేశం లోని అత్యుత్తమ గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ అందించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, పనిస్థలాల్లో కల్పించే సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, తదితర 84 అంశాలను పరిగణలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు కలిగిన అన్ని గనులను కేంద్ర బొగ్గు గనుల శాఖ ఏర్పాటు చేసిన బృందం పరిశీలించి సింగరేణికి చెందిన నాలుగు గనులను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సీఎండీ ఎన్ బలరాం మాట్లాడుతూ, సంస్థకు చెందిన గనుల్లో నాలుగింటికి అవార్డులు రావడం సంతోషదాయకమని అన్నారు. ఇది కార్మికుల కృషి ఫలితమేనని తెలిపారు. అలాగే 14 గనులకు 4 స్టార్ రేటింగ్, 20 గనులకు 3 స్టార్ రేటింగ్ రావడం ఆనందంగా ఉందని తెలిపారు.



హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ నియామకం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎంఎస్ యూనియన్ కేంద్ర కమిటీని గురువారం నియమించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. రియాజ్ అహ్మద్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఉపాధ్యక్షులుగా బోనాల శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, పులి రాజేందర్, కేంద్ర కార్యదర్శులుగా అనిల్ కుమార్ అడ్లూరి, మీస కొమురయ్య, గోళ్ల సత్యనారాయణ, నోముల బాలయ్య, కోంద్ర శంకరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కొల్లూరి శ్రీనివాస్, పంబాల రాము, అశోక్ రెడ్డి నియమితులయ్యారు. యూనియన్ బలోపేతానికి, కార్మిక హక్కుల పరిరక్షణకు పాటు పడాలని ఆదేశించారు. తమ నియామకానికి సహక రించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, సింగరేణి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు వి. అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్‌కే-5 గనిలో సమస్యలను అధికారులు పరిష్కరించాల ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు కోరారు. ఐఎన్‌టీయూసీ నాయకులు గురువారం ఆర్‌కే-5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి కార్మికులు పలు సమస్యలు తెలిపారు. 21 లెవల్ 5 సీమ్‌లో గాలి ఆడకపోవడం వల్ల ఒక కార్మికుడు అస్వస్థతకు గురయ్యాడని, వెంటనే రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించాల్సి వచ్చిందని తెలిపారు. బ్యాంక్ హెడ్‌పై కప్పు షీట్లు శిథిలమైపోవడంతో వర్షాకాలం నీరు చేరి ప్రాంగణం పూర్తిగా బురదమయం అవుతోందని, కార్మికులు జారి పడతున్నారని అన్నారు. కార్యక్రమంలో గరిగె స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, మల్లారెడ్డి, శ్రీనివాసరావు, పిట్ కార్యదర్శి నంబయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి మోతె రవి రాజేందర్, నాయకులు మహేందర్ రెడ్డి, పెద్ది రాజు, శ్రీధర్ల మల్లేష్, యాదగిరి, సంతోష్, నరేష్, మచ్చ రమేష్, పెద్ది లింగయ్య పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న అధికారికి సన్మానం

రెబ్బెన, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డీవై(సీఎంఓ)గా పని చేసి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి బదిలీపై వెళ్లుతున్న మధుకుమార్‌ను బెల్లంపల్లి జీఎం విజయభాస్కర్ రెడ్డి గురువారం సన్మానించారు. కార్యక్రమంలో పీవో మచ్చగిరి నరేందర్, ఎస్ఓటు జీఎం కె రామజల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా అభివృద్ధికి పాటుపడాలి



మాట్లాడుతున్న జీఎం రాధాకృష్ణ

మందమర్రిటౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియా అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు ఐక్యంగా పాటుపడాలని మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ అన్నారు. ఏరియాలోని కేకే 5 గనిని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులను ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను అడిగి తెలుసుకున్నారు. గని మ్యాప్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఏరియాలో గనులకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల కంటే అదనపు ఉత్పత్తిని సాధించాలన్నారు. ఇటీవల వర్షాలతో ఓపెన్ కాస్టుల్లో కొంత బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిందని తెలిపారు. ఉత్పత్తి అంతరాయాన్ని తగ్గించాలంటే అదనపు ఉత్పత్తిని సాధించాలన్నారు. కేకే 5 గనికి మంచి రికార్డులు ఉన్నాయన్నారు. అధికారులు, కార్మికులు కలిసి కట్టుగా పనిచేయడం వల్లనే గని రికార్డులు సాధిస్తుం దన్నారు. పరస్పర సహకారంతోనే సంస్థ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రమాదాలు లేని సంస్థే లక్ష్యంగా రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. అనంతరం గనిలోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్, కేకే 1 గ్రూపు ఏజెంటు రాంబాబు, గని ఇన్‌చార్జీ మేనేజర్ రమేష్, సంక్షేమాధికారి రవళి తదితరులు పాల్గొన్నారు. కాగా మందమర్రి ఏరియా నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టి గురువారం కేకే 5 గనిని సందర్శించిన జీఎం రాధాకృష్ణను గుర్తింపు సం ఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్ర మంలో గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, గని ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జీఎం

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియా నూతన జీఎంగా నియమితులైన రాధాకృష్ణ గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. ఆర్కే ఓసీపీ ఫారెస్టు ల్యాండ్ డైవర్షన్‌పై చర్చించారు. అనంతరం మంచిర్యాల డీఎఫ్‌వో శివ్‌ఆశిష్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలి

(3వ పేజీ తరువాయి)



లక్షెట్టిపేటలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ, అధికారులు

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రోడ్లపై గుంతలు లేకుండా శోభయాత్రకు చెట్లు, విద్యుత్ తీగలు, కేబుల్ తీగలు లేకుండా చూసేందుకకు చర్యలు చేపట్టామని సంబంధిత అధికారులు తెలిపారు. సమయానికి శోభాయాత్రను ప్రారంభించి ప్రశాంతంగా ముగించుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సీఐ ప్రమోద్‌రావు, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐలు, ఎఎస్‌ఐలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లక్షెట్టి పేట: నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ అన్నారు. గురువారం పట్టణంలోని గోదావరి నది వద్ద జరుగుతున్న నిమర్జన ఏర్పాట్లను సంభందిత అధి కారులతో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఏసీపీ మాట్లా డుతూ పూజా కార్యక్రమాలను మండపాల నిర్వహకులు త్వరగా పూర్తి చేసుకుని శోభాయాత్రను త్వరగా మొద లు పెట్టాలని పోలీసులు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతాల్లో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రక్షణ చర్యలపై కూడా దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చిన్న పిల్లలను నిమజ్జనం చేసే ప్రాంతాలకు తీసుకుపోకుండా చూసుకోవాలన్నారు. శోభాయాత్ర సమయంలో విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఏసీపీ వెంట తహసీల్దార్ దిలీప్‌కుమార్, సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, మున్సిపల్ కమీషనర్ విజయ్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ కల్లెడ రాజశేఖర్‌తో పాటు మున్సి పల్ సిబ్బంది ఉన్నారు.

ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్‌లో నిమజ్జనాలకు ఏర్పాటు



ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద పోలీసు, కార్పొరేషన్ అధికారుల పరిశీలన

హాజీపూర్,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపేట గ్రామ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ తెలిపారు. గురువారం కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్‌లో నిమజ్జనాలు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో చిన్న విగ్రహాలను మాత్రమే నిమజ్జనాలు చేయాలని భారీ విగ్రహాల నిమజ్జనం కోసం గోదావరిఖని గోదావరి బ్రిడ్జి, గూడెం గోదావరి బ్రిడ్జి వద్ద గల నిమజ్జనం ప్రదేశాల్లో నిమజ్జనం చేసుకోవాలని తెలిపారు. అక్కడ క్రేన్‌ల సదుపాయం ఉంటుంది కావున నిమజ్జనాలకు వీలుంటుందని పేర్కొన్నారు. ఎస్ఐ స్వరూప్ రాజ్, అసిస్టెంట్ కార్పొరేషన్ కమిషనర్ రాజమనోహర్, కార్పొరేషన్ మేనేజర్ కరుణాకర్, సానిటరి ఇన్‌స్పెక్టర్ వైకుంఠం, గడ్డం శంకర్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటా

రామకృష్ణాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని తవక్కల్ పాఠశాల చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. గురువారం నవీన్ మృతదేహానికి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఇద్దరు కుమారులకు పూర్తి స్థాయి విద్యాభ్యాసం అందిస్తానని, అదేవిధంగా నవీన్ భార్య మానసకు పాఠశాలలో ఉపాధి కల్పిస్తానని తెలిపారు.

●ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన నవీన్ కుటుంబ సభ్యులను చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ రాజా రమేశ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు రా మిడి కుమార్ పాల్గొన్నారు.

పింఛన్‌దారుల ఆందోళన

కాసిపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పింఛన్ పంపిణీలో జాప్యాన్ని నిరసిస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో పింఛన్‌దారులు మల్కేపల్లి పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. సీపీఎం గ్రామ అధ్యక్షురాలు సిడాం జంగుబాయి మాట్లాడుతూ పింఛన్‌దారులకు ప్రతి పంచాయతీలో 1వ తేదీన చెల్లిస్తున్నారని, కానీ మల్కేపల్లిలో మాత్రం ఐదు రోజులు గడిచినా పింఛన్‌లు చెల్లించడం లేదన్నారు. దీంతో పింఛన్‌దారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విషయం తెలుసుకున్న పోస్టాఫీసు అధికారులు వచ్చి పింఛన్‌లను పంపిణీ చేశారు. కుడిమేత భూమయ్య, మహిళలు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

కాసిపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో అర్థాంతరంగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. గురువారం మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదనపు గదుల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని సోలార్ హీటర్‌లకు మరమ్మతులు చేయించాలన్నారు. సీపీఎం జిల్లా నాయకులు పాయిరాల రాములు, జంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన ప్లాస్టిక్‌వ్యర్థాలు లేకుండా చూడాలి

జైపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రోడ్ల పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురవారం జైపూర్ గ్రామపంచాయతీని సందర్శించారు. పారిశుధ్య పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసి ఎంపీటీసీ పోలింగ్‌కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించి తప్పిదాలు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు, సిబ్బంది భాగ్యలక్ష్మీ, మల్లేష్‌లు ఉన్నారు.

సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా రంజిత్

మందమర్రిటౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన కుదురుపాక రంజిత్ నియమితులయ్యారు. ఆయనను నియమిస్తూ గురువారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖప్రేమ్‌సాగర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు తన నియామకానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షురాలు, మంచిర్యాల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మందమర్రిటౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల జరిగిన కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో మందమర్రి పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విశ్వానీ, శన్విత్, విష్ణువర్ధన్‌లు ప్రథమ బహుమతి, విశ్వతేజ్, విశ్వత్‌లు తృతీయ బహుమతులు సాధించారు. విద్యార్థులను స్కూల్‌ఏజీఎం అరవింద్‌రెడ్డి, కో ఆర్డినేటర్‌నాగ రాజు, ప్రిన్సిపల్‌రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ

● తప్పనున్న ప్రైవేటు ఫీజుల భారం





ప్రీ ప్రైమరీకి ఎంపికైన మద్దికల్‌లోని మండల పరిషత్ పాఠశాల

భీమారం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టింది. ఈ మేరకు భీమారం గ్రామ పంచాయతీ పరిధిలోని పోతనపల్లి ప్రాథమిక పాఠశాలలో, మద్దికల్ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరి విద్యను ప్రవేశపెట్టాలని జిల్లా విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈ క్రమంలో పోతనపల్లి పాఠశాలలో 9మంది విద్యార్థులు, మద్దికల్‌పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో 54మంది, ప్రాథమికోన్నత స్థాయిలో 12మంది విద్యనభ్యసిస్తున్నారు. మండలంలోని నాలుగు ఉన్నత పాఠశాలు, నాలుగు ప్రాథమికోన్నత, 15ప్రాథమిక పాఠశాలల్లో 1086 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో ఆశించినస్థాయి కంటే తక్కువ మంది పిల్లలున్నారు. ప్రభుత్వపాఠశాలల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు, ఇద్దరే ఉపాధ్యాయులున్న పాఠశాలలు ఉండడంతో తల్లిదండ్రులు ఆశించినంతగా విద్యార్థుల మేధస్సు పెరగక పోవడంతో ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలల్లో ప్రీప్రైమరీ విద్యను ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో భీమారం మండలంలో పైలెట్ ప్రాజెక్టుకింద రెండు పాఠశాలలను ఎంపిక చేసింది. పోతనపల్లి, మద్దికల్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖనుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇది వరకు అంగన్ వాడీ కేంద్రాల్లో మూడేళ్ల పైబడిన పిల్లల నుంచి ఐదేళ్ల పిల్లలవరకు అంగన్ వాడీకేంద్రాల్లో ఉండేవారు. అంగన్‌వాడీ విద్య పూర్తయిన వెంటనే ఎల్‌కేజీ, యూకేజీలను చదివించేందుకు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇందులో ఫీజులు అధికంగా ఉండడంతో తల్లిదండ్రులపై ఫీజులభారం అధికంగా పడేది. ఈ భారం తగ్గించేందుకు ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టింది. మూడేళ్ల పైబడిన విద్యార్థుల నుంచి 15ఏళ్ల పైబడిన విద్యార్థుల వరకు నర్సరీ నుంచి ఉన్నతవిద్య పూర్తయ్యేవరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం కొనసాగాలని ఈ విద్యను అమలు చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే అమ్మఆదర్శ పాఠశాల కమిటీలతో అనేకరకాల సదు పాయాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలకు కొత్త రంగులు, బొమ్మలతో కూడిన చిత్రాలు, రంగు రంగుల కలర్లతో కూడిన చిత్రాలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. దీంతో విద్యార్థులు పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు.

అలాగే పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలకు సైతం ఈ విద్య ఆర్థికంగా విద్యాపరంగా ప్రయోజనం సైతం చేకూర్చిన ప్రభుత్వం అవుతుందని తల్లిదండ్రులు భావిస్తున్నారు. అన్ని పాఠశాలల్లో ప్రీప్రైమరీ విద్యను ప్రవేశపెట్టాలని వినతులు సైతంవెల్ల వెత్తుతున్నాయి.

భవిష్యత్‌లో అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేస్తారు ..



ప్రీ ప్రైమరీ విద్యను భీమారం మండలంలోని పోతనపల్లి, మద్దికల్ పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఎంపిక చేసింది. రానున్న రోజుల్లో ప్రాథమి క, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెడుతుంది. దీనికి అనుగుణంగా ఇప్ప టికే రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఆదేశాలు అందాయి. ఈ రెండు పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్లను సైతం ఎంపిక చేసుకో వాలని ఇటీవల ఉత్తర్వులు సైతం అందాయి. వీరికి ఇంటర్ లేదా తత్స మాన అర్హత, ఆయాలకు 7వ తర గతి చదివి ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రీ ప్రైమరీ విద్య విద్యార్థులకు, తల్లింద్రులకు, ఉపాధ్యా యులకు సైతం మేలు చేస్తుంది.

- గోపాల్ రావు, ఎంఈవో, భీమారం

ఆర్థిక భారం తగ్గుతుంది ..



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశ పెట్టడం వల్ల విద్యార్థులు నర్సరీ నుంచి ప్రభు త్వ పాఠశాలల్లో చేరే అవకాశం ఉంటుంది. దీంతో త ల్లిదండ్రులకు ఫీజుల ఆర్థిక భారం తగ్గుతుంది. ప్రస్తు తం తల్లిదండ్రులు సంపాదించిన డబ్బులు 75శాతం పిల్లల విద్య కోసం ప్రైవేటు పాఠశాలలకు వెచ్చిస్తున్నా రు. ప్రీ ప్రైమరీ విద్య తల్లిదండ్రులకు, పిల్లలకు మేలు చేస్తుంది. ప్రతి పాఠశాలల్లో కనీసం నలుగురు ఉపాధ్యాయులను నియమించి ప్రైవేటుకు దీటుగా విద్యను అందించాలన్నారు.

- అనపర్తి దేవదాస్, విద్యావేత్త, పేరెంట్

బుగ్గ హుండీ లెక్కింపు

బెల్లంపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గల బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయం హుండీని గురువారం పర్యవేక్షణ అధికారుల సమక్షంలో లెక్కించారు. శ్రావణమాసం అనంతరం హుండీ లెక్కించారు. హుండీ లెక్కింపులో మొత్తం రూ. 26204 నగదు వచ్చినట్టు హుండీ పర్యవే క్షణ అధికారి ముక్తరవి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఈవో బాపురెడ్డి, అర్చకులు శ్రీరాంభట్ల వేణుగో పాల్‌శర్మ, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై పారుతున్న భగీరథ నీరు



రోడ్లపై పారుతున్న భగీరథ నీరు

కాసిపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) :మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది. ప్రధాన రహదారి గుండా నీరు పోతున్నా అధికారులు చూసినా కూడా పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా భగీరథ పైపులైన్ పగిలిమురుగునీటితో కలుషితం అవుతోందని, ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు పేర్కొంటున్నారు.

బదిలీపై వెళుతున్న అధికారికి సన్మానం

దండేపల్లి సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించిన చంద్రకాంత్ బదిలీపై నిజామాబాద్‌కు మేనేజర్ పదోన్నతి బదిలీపై వెళ్లుతుండటంతో శివగణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో గురువారం శాలువతో ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బొమ్మెన మహేష్, గంగన్న, భక్త మండలి నిర్వాహకులు సతీష్, సురేష్ ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



తాండూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో



బెల్లంపల్లిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

తాండూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఎంఈవో మల్లేశం ఘనంగా సన్మానించారు. తంగళ్లపల్లి పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాలో ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గం శ్రీనివాస్, ఉమాదేవి, ఉపాధ్యాయులు దేవదాస్, లత, నాగరాణి, సీఆర్‌టీ సుధారాణి, నరేందర్ పాల్గొన్నారు.

కాసిపేట : ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఎంఈవో వెంకటేశ్వరస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మనాన్నలతో పాటు గురువుకు కూడా సమాన హోదా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కాసిపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం సాంబమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్షెట్టి పేట: పట్టణంలోని ముల్కల్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సభ్యులు సన్మానించారు. ట్రస్టు అధ్యక్షుడు బొడ్డు రవిజోసెఫ్, సభ్యులు బాస్కర్, ప్రభుదాస్, కమలాకర్ ఉన్నారు.

కన్నెపల్లి : కన్నెపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని హెడ్‌మాస్టర్‌రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం, హెల్త్ గవర్న్‌మెంట్ డే నిర్వహించుకున్నారు. కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయుల భూమికను పోషించారు. తరగతి గదుల్లో తమ తోటి విద్యార్థులకు ఉపాధ్యాయ వేషధారణలో పాటాలు బోధించారు. కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, సీనియర్ అధ్యాపకులు క్రిష్ణవేణి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సోమయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిని : జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈవో కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే అన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా శేఖర్ (ఖర్జీభీంపూర్), స్వాతి(భీమిని), సురేష్(రాంపూర్), సుజాత (కేజీబీవీ), మురళి మోహన్(వెంకటాపూర్), షహనాజ్ బేగం(వీగాం)నిర్మలాదేవి(వీగాం), స్వప్న(భీమిని),సాగర్‌రావు(వీగాం)లుగా ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపిక అయ్యారు. వీరికి ప్రశంస పత్రాలు అందించారు.

దండేపల్లి : ఉపాధ్యాయ వృతికి మించినది మరొకటి లేదని జిల్లా బాలికల అభివృద్ధి అధికారి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అన్నారు. వెల్గనూర్ ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలోని ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులందరినీ సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కోర్సులపై మొగ్గు..

(3వ పేజీ తరువాయి)

డిగ్రీ కళాశాలల్లో చేరడానికి అనాసక్తి చూపారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది 660 సీట్లకు గాను కేవలం 327 మంది విద్యా ర్థులే చేరారు. చెన్నూర్ డిగ్రీ కళాశాలలో 480 సీట్లకు గాను కేవలం 221 మంది విద్యార్థులు ప్రవేశాలు సాధించారు. మంచిర్యాల డిగ్రీ కళాశాలలో మొత్తం 360 సీట్లకు 196 మంది మాత్రమే చేరారు. లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 660 సీట్లు ఉండగా 245 మంది డిగ్రీ కళాశాలలో చేరారు. మొత్తం జిల్లాలోని నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2160 సీట్లు ఉండగా కేవలం 989 మంది విద్యార్థులు మాత్రమే డిగ్రీలో ప్ర వేశాలు పొందారు.

సమస్యల వలయంలో డిగ్రీ కళాశాలలు...

జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో సమస్యలు తాండవమె త్తుతున్నాయి. 11 నెలలుగా ప్రభుత్వం నిధులు రావడంతో సమస్యలు మరింత ఝటిలమవు తున్నాయి. బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు సైతం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యా ర్థులకు క్రీడామైదానం, తరగదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే తాగునీరు సైతం అందుబాటులో లేక పోవడంతో చేసేదేమి లేక ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో తాగునీటిని తెప్పిస్తున్నారు. పలు డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు చేరకపోవడానికి ఇదో కారణం సైతం చెప్పుకోవచ్చు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ జస్పాల్ సింగ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల పెద్దంపేట్ రైల్వే స్టేషన్ మధ్యలో సుమారు 35 ఏళ్ల వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్ర పరిచారు. పూర్తి వివరాల కోసం 9849058691 నంబర్ సమాచారం అందించాలని తెలిపారు.

కాసిపేట తహసీల్దార్‌గా సునీల్‌కుమార్ దేశ్‌పాండే

కాసిపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కాసిపేట తహసీల్దార్‌గా సునీల్‌కుమార్ దేశ్‌పాండేను నియమిస్తూ కలెక్టర్ కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన భోజన్న నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సునీల్‌కుమార్ కాసిపేట తహసీల్దార్‌గా రానున్నారు.

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

లక్షెట్టి పేట: పట్టణంలోని శ్రీశివగణపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి గురువారం 108రకాల నైవేద్యాలను సమర్పించారు. ఊత్కూర్ మాజీ సర్పంచ్ రాజన్న కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

దండేపల్లి : దండేపల్లిలో రామాలయంలో 108 రకాల నైవేద్యాలు, శివగణేష్ భక్త మండలి వినాయక మండపంలో 108 దీపాలతో పూజలు చేశారు.

మంచిర్యాల కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని వినాయకమండపాల్లో గురువారం గణనాథుని వద్ద మహిళలు ఘనంగా కుంకుమపూజలు నిర్వహించారు.

మందమర్రిరూరల్ : మండలంలోని బాల గణేష్ వద్ద మహిళలు 101 దీపాలతో దీపారాధన చేశారు. అలాగే బాల వరసిద్ధి వద్ద హోమం నిర్వహించారు.

జన్నారం: మండలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 108 రకాల నైవేద్యాలు సమర్పించారు.

హాజీపూర్: నంనూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ గ్రామ పంచాయతీ వద్ద గణేష్ మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముస్లింలు పాల్గొని భక్తులకు సేవ చేశారు.



లక్షెట్టిపేటలో గణనాథునికి 108రకాల నైవేద్యాలు..



జన్నారంలో 108 రకాల నైవేద్యాలు...



గణనాథుని వద్ద దీపారాధన...



మంచిర్యాలలో కుంకుమ పూజలు...

కార్యవర్గం ఎన్నిక

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాలులో యుఎస్‌ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మల్లేష్, కార్యదర్శిగా మిట్టపెల్లి తిరుపతి, ఉపాధ్యక్షులుగా మనోహర్, గీతాంజలి, మణిచరణ్, జిల్లా సహాయ కార్యదర్శిగా సాయితేజ, సహాయ కార్యదర్శిగా అంజలిని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అయిన తాటికొండ రవి, మాదం తిరుపతి సమక్షంలో నిర్వహించారు.

అర్ధ చాతుర్మాస్య దీక్షల ముగింపు

నస్పూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ కాలనీలోని గీతా ప్రశాంతి నిలయంలో శ్రీ మద్భవద్గీత సత్సంగం వెల్ఫేర్ ఆధ్వర్యంలో అర్థ చతుర్మాస దీక్షల ముగింపు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. రోటిగూడ పీఠాధి పతులు హరి మౌన స్వామి భక్తులను దేశించి ప్రవచనాలు చేశారు. దాసరి భక్త రాజేశం గురువు, కన్వీనర్ డిడి ప్రసాద్, కార్యదర్శి సిహెచ్ రాంబాబు, మంచిర్యాల కార్యదర్శి ఆర్. మల్లేష్ ఉన్నారు.



పల్లెల్లో వేడెక్కుతున్న రాజకీయం

- స్థానిక ఎన్నికలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
- ఆశావహుల యత్నాలు షురూ
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలంటూ ప్రచారం
- పోరుకు అధికారుల ఏర్పాట్లు
- జిల్లాలో 15 జడ్పీటీసీ, 127 ఎంపీటీసీ, 15 ఎంపీపీ స్థానాలు

చింతలమానేపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. దీంతో ఎన్నికలు త్వరలోనే జరుగుతాయని తేలిపోయింది. అధికారులు ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తాజాగా గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఎన్నికలే ముందు నిర్వహిస్తారనే ప్రచారం జోరందుకుంది. ఇటీవల కోర్టు తీర్పు నేపథ్యంలో సెప్టెంబరు 30 లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాయడంతో ఈసీ సైతం ఆ దిశగా దృష్టి సారించింది.

ఏడాదికి పైగా ప్రత్యేక పాలనే..

గ్రామ పంచాయతీ ఎన్నికలు 2019లో జరుగగా గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదిన పాలక వర్గాల గడువు ముగిసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అదే ఏడాది మే నెలలో నిర్వహిస్తే 2024 జూన్ మాసంతో పాలక వర్గాల గడువు తీరింది. అప్పటి నుండి గ్రామ పంచాయతీల్లో, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కానీ ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కానీ ప్రత్యేకాధికారులు కొన్ని ప్రాంతాల్లో పట్టించుకోకపోవడంతో పాలన కుంటుపడుతోంది. నిధులు సైతం అంతంత మాత్రంగానే వస్తుండడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కాగా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు త్వరలోనే జరుగుతాయంటూ హడావుడి చేయడం, ఆపై మరుగున పడడం సాధారణమైంది. ఐదారు నెలలుగా నేడో, రేపో నోటిఫికేషన్ వస్తుందని ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతలతో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు నియోజకవర్గాలలోని మండలాల వారీగా సమావేశాలు, పర్యటనలు సైతం పూర్తి చేస్తున్నారు. అయితే కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహించేది తేలక పోవడంతో ఆశావహులు కూడా స్తబ్దంగా ఉండి పోయారు.

కోర్టు తీర్పుతో..

ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సెప్టెంబరు 30 కల్లా స్థానిక సంస్థల్లో పాలక వర్గాలు కొలువుదీరాలని తీర్పు వెలువడింది. జిల్లాలోని 335 పంచాయతీలు, వార్డులు అంతే స్థాయిలో పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 127 ఎంపిటీసీ, 15 జడ్పీటీసీ, 15 ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తులు జరుగుతున్నాయి. ఇందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పోలింగ్ రెండు విడతల్లో నిర్వహించడానికి నిర్ణయించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు కసరత్తులు మొదలు పెట్టారు.

ఎన్నికల కమిషన్ వైపు చూపు..

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మంత్రి మండలి లేఖ ఆధారంగా ఎన్నికల కమిషన్ ఏ ఎన్నికకు, ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందోనన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని సైతం ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పంచాయతీరాజ్ చట్టం సవరించి ప్రత్యేక జీవో జారీ అయినట్లయితే జిల్లాలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో జడ్పీటీసీ, ఎంపీటీసీలు మొదలుకొని సర్పంచ్, వార్డు సభ్యుల వరకు ఎలాంటి రిజర్వేషన్ వస్తుందనే దానిపై రాజకీయ పార్టీలతో పాటు ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

గడువు ముగిసి ఏడాదిన్నర..

పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి దాదాపు ఏడాదిన్నర కావస్తోంది. జడ్పీ, మండల పరిషత్ పాలక వర్గాల గడువు ముగిసి ఏడాది దాటింది. పల్లెల్లో రానున్న ఎన్నికలపై రాజకీయ పార్టీతో పాటు ఆశావహులు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు వారి నిరీక్షణకు తెరదించేలా ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ముందుకు రావడంతో ఆశావహులు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు పట్టించుకోని పలువురు ఓటర్లను సైతం అప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. యువతకు విందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. తమను గెలిపిస్తే గ్రామానికి అవసరమైన పనులన్నీ చేసి పెడుతామని నమ్మకం కల్గించేలా గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పల్లెల్లో రాజకీయం వేడెక్కింది.

జిల్లాలో స్థానిక సంస్థల వివరాలు..


జడ్పీటీసీ స్థానాలు	15
ఎంపీటీసీ స్థానాలు	127
ఎంపీపీలు	15
గ్రామ పంచాయతీలు	335
వార్డులు	2,874
మొత్తం ఓటర్లు	3,53,895
పురుషులు	1,76,606
మహిళలు	1,77,269
ఇతరులు	20



లడ్డూలతో తయారు చేసిన వినాయకుడు

ఆకట్టుకుంటున్న గణనాథులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన గణానాథులు ఆకట్టుకుంటున్నాయి. కాగజ్‌నగర్ కన్యాకాపరమేశ్వరి భవన్ సమీపంలోని ఏర్పాటు చేసిన గజముఖ వినాయక మండలి వద్ద అతి పెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 19 అడుగులతో ఏర్పాటు చేశారు. మండలి వద్దనే ప్రత్యేక స్టాండుతో ఏర్పాటు చేసి విగ్రహాన్ని భారీ ఎత్తుగా రూపొందించారు. నెల రోజుల పాటు విగ్రహాన్ని తయారు చేసినట్టు నిర్వహకులు తెలిపారు. ద్వారక నగర్‌లో శ్రీ యువజన గణేష్ మండలిలో లడ్డులతో ఏర్పాటు చేశారు. ఇందుకు ప్రతి లడ్డుకు ప్రత్యేక కవరు ఏర్పాటు చేసి తయారు చేశారు. ఇందుకు 2వేల లడ్డుల వరకు పట్టినట్టు నిర్వహకులు తెలిపారు. శ్రీ సాయి గణేష్ మండలి వద్ద 20 కిలోల కాబూలి శనగలతో రూపొందించారు. శ్రీ ఆదిత్య గణేష్ మండలిలో నవ ధాన్యాలతో ఏర్పాటు చేశారు. ఆరు కిలోల ఆవాలు, 11 కిలోల జిలుకర, 3 కిలోల నువ్వులతో ఏర్పాటు చేశారు.



గజముఖ మండలి వద్ద ఏర్పాటు చేసిన గణేశుడు



శనగలతో తయారు చేసిన గణనాథుడు

ఎంపీడీవోగా ఖాజా అజీజుద్దీన్



ఖాజా అజీజుద్దీన్

వాంకిడి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వాంకిడి ఎంపీడీవోగా ఖాజా అజీజోద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ గత నెల 31న పదవీ విరమణ పొందడంతో చింతలమానేపల్లి ఎంపీడీవో సుధాకర్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. వాంకిడి ఎంపీవోగా పని చేస్తున్న ఖాజా అజీజోద్దీన్‌కు అదనపు ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్‌పీవో కుమార్, ఈజీఎస్ ఏపీవో శ్రావణ్, కార్యదర్శి, సిబ్బంది సన్మానించారు.

దరఖాస్తుల ఆహ్వానం

లింగాపూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): లింగాపూర్ కేజీబీవీలో బయోసైన్స్ బోధిం చేందుకు అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నామని ఇన్‌చార్జి ఎస్‌వో ప్రసన్న భారతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీతో టెట్ ఉత్తీర్ణులైన జిల్లాకు చెందిన మహిళలు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు శనివారంలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

పెన్‌గంగకు తగ్గిన వరద



హుడ్కిలి లోలెవల్ వంతెన వద్ద తగ్గిన వరద ఉధృతి

సిర్పూర్(టి), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా అక్కడి ప్రాజెక్టు గేట్లను ఎత్తడంతో బుధవారం ఉధృతంగా ప్రవహించిన పెన్‌గంగ గురువారం తగ్గుముఖం పట్టింది. దీంతో సిర్పూర్(టి) మండలం పోడ్సా వంతెనతో పాటు హుడ్కిలి వాగు వద్ద బ్యాక్ వాటర్ తగ్గు ముఖం పట్టడంతో ఇరువైపులా రాక పోకలు ప్రారంభమయ్యాయి.

7న ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక

రెబ్బెన, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణి పాఠశాల మైదానంలో 44వ సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించనున్నామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతి తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సబ్ జూనియర్ జట్టు ఈ నెల 13 నుంచి 14 వరకు జన గాం జిల్లా కూనూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇందులో ప్రతిభ చాటిన వారు ఈ నెల 25 నుంచి 29 వరకు నిర్వహించే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9866652249, 9032126050లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నేడు వినాయక నిమజ్జనం

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



గణేశ్ నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నిమజ్జనానికి జిల్లా కేంద్రంలోని పెద్దవాగు వద్ద మున్సిపల్ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెద్దవాగులో నిమజ్జనం చేయనున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌లు నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన ప్రాంతమైన పెద్దవాగు వద్ద మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. గత ఈతగాళ్లు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పెద్దవాగు వద్ద నిమజ్జనానికి అనుకూలంగా జేసీబీ, ట్రాక్టర్లతో చదును చేయించారు. నిమజ్జనానికి వెళ్లె దారిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా ఈ ఏడాది నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ స్పష్టం చేశారు.

శోభాయాత్ర ఇలా..

నిమజ్జనం సందర్భంగా గణనాథుల శోభాయాత్ర పట్టణంలోని వివేకానందచౌక్, గాంధీచౌక్, పోట్టిశ్రీరాములు చౌక్, శివకేశవ మందిర్, బ్రహ్మణవాడ, రావులవాడ, రాజంపేట, కంచుకోటల మీదుగా కొనసాగనుంది. ఆసిఫాబాద్ మండలంలో 110 వినాయకుడి విగ్రహలు ఏర్పాటు చేయగా, జిల్లా కేంద్రంలో 60కి పైగా గణనాథులను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, ఒర్రెలు, వాగుల్లో నిమజ్జనం చేసేందుకు పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా జిల్లా కేంద్రంలో శుక్రవారం జరుగనున్న గణేష్ నిమజ్జనాన్ని పురష్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గజానంద్ తెలిపారు. నిమజ్జనాన్ని పురష్కరించుకొని పెద్దవాగు వెళ్లే రహదారికి మరమ్మతులు చేప ట్టామని, లైటింగ్‌తో పాటు జనరేటర్ అందుబాటులో ఉంచామన్నారు. పట్టణంలో ప్రధాన విధుల గుండా శోభాయాత్ర జరిగే ప్రాంతంలో వాహనాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించామని చెప్పారు. కాగా జిల్లా కేంద్రంలో గణేశ్ విగ్రహా లను నిమజ్జనం చేసే పెద్దవాగు ప్రాంతాన్ని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బంధీగా ప్రశాంతంగా భద్రత చర్యలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నిమజ్జన ఘాట్‌ల వద్ద ట్రాఫిక్, ఇతర డ్యూటీల కోసం మొత్తం 600 మంది పోలీసు సిబ్బందిని బందో బస్తు కోసం నియమించినట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, బోట్స్, రోప్స్, డీడీఆర్‌ఎఫ్ బృందం, ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భక్తులు సహకరించాలని కోరారు. ఆయ న వెంట సీఐ బాలాజీ వరప్రసాద్, ఎస్సై ఉదయ్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అన్నదానాలు.. ప్రత్యేక పూజలు..



కాగజ్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న కలెక్టర్ సతీమణి మేఘ

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గణనాథుల వద్ద గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలీల నిర్వాహకులు అన్నదానం చేశారు. జిల్లా కేంద్రంలోని ఆయా గణేశ్ మండలీల వద్ద అన్నదానాలు, ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. పైకాజీనగర్‌లోని బాల గణేష్ మండలి, శ్రీ విద్యసాయి శివపార్వతి గణేష్ మండళ్ల వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే బాలగణేష్ మండలి, బ్రహ్మణవాడ, రాజంపేట గణేష్ మండళ్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బ్రహ్మణవాడ, సాయినగర్, శ్రీ సరస్వతి గణేష్ మండపాల వద్ద వివిద రకాల ప్రసాదాలతో పూజలు చేశారు. అయా కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లిఖార్జున్, సీఐ బాలాజీ వరప్రసాద్, ఎస్సై ఉదయ్ కిరణ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. కార్యక్రమంలో ఆయా మండళ్ల నిర్వహకులు చిన్న మల్లన్న, అంజనేయులు, చిప్ప సురేష్, నవీన్, సాయి, అమ్టె సోను, పెంద్యాల సదాశివ్, వారణాసి శ్రీనివాస్, మంతెన రవి తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఓం శ్రీ సాయి గణేశ్ మండలి వద్ద నిర్వహించిన పూజలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే సతీమణి మేఘ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గణపతి హోమ, కలశ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

వాంకిడి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో ఉమర్ సూచించారు. మండలంలోని సవ్వాతి గ్రామపంచాయతీని గురువారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మురికి కాలువలు, పారిశుధ్యం పనులను పరిశీలించారు. మరుగు కాలువలను శుభ్ర పరుస్తూ దోమలు వ్యాప్తి చెందకుండా మందులను స్ప్రే చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా అజీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను గురువారంసందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యత, వంట శాల, తరగతి గదులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. వంట మనుషులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు తెలుసుకున్నారు. వంట సమయంలో శుభ్రత పాటిం చాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకలను వినియోగించాలన్నారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు ఉపాధ్యాయుల స్థానంలో బోధించిన తీరును పరిశీలించారు. విద్యార్థులను గణితం నుంచి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసాన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠాలు బోధించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

సిర్పూర్(టి), సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) రైల్వే స్టేషన్‌లో అక్రమంగా మహారాష్ట్రకు సరఫరా చేస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు 58 ప్లాస్టిక్ సంచుల్లో అక్రమంగా తరలించేందుకు రైల్వే స్టేషన్‌లో సిద్ధంగా ఉంచగా స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. సంఘటనస్థలంలో ఎవరు లేక పోగా టీవీఎస్ ఎక్సెల్ టూ వీలర్ వాహనంను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. 6(ఎ) కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బియ్యంను ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు తెలిపారు.

అంగన్‌వాడీ భవనం పనులకు భూమి పూజ

బెజ్జూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అంబగట్టు గ్రామంలో గురువారం రూ.12 లక్షలతో మంజూరైన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి పంచాయతీ రాజ్ ఏఈ మక్బుల్ భూమి పూజ చేశారు. భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీవర్ధర్, తిరుపతి, ఉపాధ్యాయురాలు కల్పన పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



పెంచికలపేటలో ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. గురువారం వంజీరి రైతు వేదికలో వంద మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షా కాలం ముగిసే సమయానికి పనులు ప్రారంభించాలన్నారు. పనులు ప్రారంభించని వారిని జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందని చెప్పారు. నాలుగు విడతల వారిగా డబ్బులు ఎకౌంటులో జమ చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించే ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవినీతికి అస్కారం లేకుండా ఈ పథకాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కోట ప్రసాద్, కార్యదర్శులు, నాయకులు ఫుల్ల ఆశోక్, మాజీ సర్పంచి శ్రీనివాస్, రవీందర్, దీపక్ గైన్, కోట వేణు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. మండలంలోని పోతెపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గురువారం సుమారు రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మం డల కేంద్రంలోని రైతు వేదికలో 17 మంది ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురి సిన భారీ వర్షాలకు కమ్మర్ గాం, మురళీగూడ, తదితర గిరిజన గ్రామాల రోడ్లు దెబ్బ తిన్నాయని త్వరలోనే మరమ్మతులు నిర్వహిస్తామన్నారు. వరదల నేపథ్యంలో దెబ్బతిన్న పంటల సర్వే నిర్వహిస్తున్నారని పంట నష్ట పోయిన ప్రతీ రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దశల వారీగా సమస్యలు పరిష్కరి స్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆల్బర్ట్, ఎస్సై అనీల్‌కుమార్, డీటీ చిన్ను, నాయకులు రాజేశ్వర్, మహేష్, సత్యనారాయణ, నాగేష్, గణ పతి, నానయ్య, ప్రభాకర్, కాంతారావు, పురుషోత్తం, గోపాల్, దామోదర్, అంజన్న, రామయ్య తదితరులు పాల్గొన్నారు.